సింగరేణి సివిల్

ఇంజనీర్ ఫలితాల్లో

స్టేట్ ఫస్ట్ ర్యాంకు

సాధించిన రామ్ చరణ్

అభినందించిన స్థానిక ప్రజా

ప్రతినిధులు గ్రామస్తులు



2 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం । 19 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10

# గాడ్సేల్లా వ్యవహరిస్తున్న బిజెపి నేతలు





దేశ భద్రతకు భంగం కలిగేలా మాట్లాడుతున్నారు

గాంధీ కుటుంబం గురించి దేశానికి తెలుసు

రాహుల్ గాంధీపై బిజేపి నేతలు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హనుమకొండ సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్: బిజేపి నాయకులు గాడ్సేల్లా వ్యవహరిస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు మిగతా 2లో..

# అధికారులు ప్రజలతో మమేకమైన అంకితభావంతో పని చేయాలి

భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

ఫ్లడ్ నివారణకు పక్కా ప్రణాళికతో అధికారుల కమిటీ వేయాలి

వరద బాధితుల సహాయ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, ఉద్యోగులు, జిల్లా యంత్రాంగం, పోలీస్ సేవలు మరువలేనివి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్18,మేజర్ న్యూస్(సూర్య): అధికారులు ప్రజలతో మమేకమైన అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)సూచించారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలు,వరదల కారణంగా తీసుకున్న చర్యలు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అన్ని విభాగాల జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు,వరదల కారణంగా నష్ట పోయినా బాధితులకు కోసం అధికారులు అంకితభావంతో పనిచేసి వారికి మిగతా 2లో..

ఎట్టకేలకు కలుషిత నీరు నుండి

## గ్రామస్తులకు విముక్తి

సూర్య కథనానికి స్పందన

లీకేజీకి అడ్డుకట్ట వేసిన మిషన్ భగీరథ అధికారులు



3 లో




3 లో

నేడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,

## మెడికల్ కళాశాల ప్రారంభం

రానున్న మంత్రులు దామోదర , పొంగులేటి

మేడారం అడవుల్లో ఊహించని విధంగా

## అడవులు విధ్వంసం

రీ ప్లాంటేషన్ చేయించేందుకు చర్యలు తీసుకుంటాం

సీఎం దృష్టికి తీసుకెళ్తా

వన దేవతలకు మొక్కులు చెల్లించిన

టీజీ ఎఫ్ డిసి చైర్మన్ పోదెం వీరయ్య

7 లో



# గాడ్సేల్లా వ్యవహరిస్తున్న బిజేపి నేతలు



మొదటి పేజీ తరువాయి..

రాహల్ గాంధీ పై బిజేపి నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసన గా హనుమకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్లు హాజరైన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు జూడో యాత్ర చేసిన ఏకైక నేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ సైనికులం రాహుల్ గాంధీకి అండగా ఉంటామన్నారు. గాడ్సే వారసులు దేశాన్ని పరి పాలిస్తున్నారని రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా ప్రజాస్వా మ్యాన్ని లెక్క చేయకుండా బిజేపి కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు ప్రధాని , హోం మంత్రి కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారని చెప్పారు. తీవ్ర వాదుల లాగా బిజేపి నేతలు మాట్లాడుతుంటే ప్రధాని హోమ్ మంత్రి చోద్యం చూ స్తున్నారని తెలిపారు. దేశంలో రాహల్ గాంధీకి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బిజేపి పార్టి చేస్తున్న కుట్రలో భాగమే ఇవి అన్నారు. కార్యక్రమంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు,, ఎమ్మల్సీ బస్వరాజు సారయ్య , మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

## సింగరేణి సివిల్ ఇంజనీర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన రామ్ చరణ్

### అభినందించిన స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు

శాయంపేట, సెప్టెంబర్ 18, ( సూర్య న్యూస్ ) : మండలంలోని పెద్దకోడ పాక గ్రామానికి చెందిన పల్నాటి పద్మ - యుగంధర్ దంపతుల కుమారుడు పల్నాటి రామ్ చరణ్ సింగరేణి సివిల్ ఇంజనీర్ పరీక్ష ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. రామ్ చరణ్ ఐఐటి బాంబేలో బీటెక్ సివిల్ ఇంజనీర్ పూర్తి చేశారు. సింగరేణి సివిల్ ఇంజనీర్ 18 ఉద్యోగాలకు జూలై 20న రాత పరీక్షల నిర్వహించింది. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో రామ్ చరణ్ మొదటి ర్యాంకు సాధించి సివిల్ ఇంజనీర్ ఉద్యోగాన్ని కైవాసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథలో ఇంజనీరింగ్ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా రామ్ చరణ్ ఉద్యోగం సాధించారు. రాబోయే రోజులలో సివిల్ లో విజయం సాధించడమే తన ఏకైక లక్ష్యమని రామ్ చరణ్ తెలిపారు. సివిల్ ఇంజనీర్ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించిన రామ్ చరణ్ ను, అతని తల్లిదండ్రులను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ పై పోలీస్ స్టేషన్లో కుడా చైర్మన్ ఫిర్యాదు




వరంగల్ లీగల్ సెప్టెంబర్ 18 :మేజర్ న్యూస్ (సూర్య) : ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాలుకను కోసిన వారికి 11 లక్షల నగదు బహుమతిని ఇస్తానని విద్వేష పూరిత, రెచ్చగొట్టే అనుచిత వ్యాఖ్య లు చేసిన మహారాష్ట్ర బుల్ దాన నియోజకవర్గం శివసే న ( షిండే వర్గం ) పార్టీకి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ పోలీస్ స్టేషన్లో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి బుధవారం పిర్యాదు చేశారు. కూడా చైర్మన్ వెంట కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ పిల్లి కార్తీక్, లీగల్ సెల్ సభ్యులు దుగ్గి అచ్యుత్ కుమార్, చెడుపాక అరుణ్ కుమార్ తదితరులున్నారు.

# అధికారులు ప్రజలతో మమేకమైన అంకితభావంతో పని చేయాలి

మొదటి పేజీ తరువాయి..

మనోధర్యం కల్పించాలని కోరారు.దెబ్బతిన్న (15) ఆర్అండ్ బీ రహదారులు, నేషనల్ హైవే లు వెంటనే మరమత్తులు చేపట్టి అవసరం ఉన్న చోట వంతెనలు నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయలన్నారు, ఇరిగేషన్ జిల్లాలో (136) చెరువులు నష్టం జరిగినవి కొన్ని చెరువులు మరమత్తులు చేశారని, మిగిలిన చెరువుల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.జిల్లాలో (2196) విద్యుత్ పోల్లు నష్టం జరిగాయనీ, 1400, స్తంభాలు నూతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన ట్రాన్స్ఫార్మర్స్ , తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు.వ్యవసాయం,ఉద్యానవనం పంటల నష్టం వివరాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించి నివేదిక సిద్ధం చేయాలన్నారు.వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ 1160 , వైద్య శిబిరాలు నిర్వహించి,19, వేల 724, ల ఫీవర్ సర్వే నిర్వహించి గుర్తించామని, వెంటనే వారికి కావలసిన మందులు పంపిణీ చేసి,వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ముందస్తు కమిటీలు వేసుకొని వరదలు నుండి ఎలా బయటపడాలో (ఫ్లడ్ మ్యాప్ బుక్) సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను కోరారు.తద్వారా వరదల ప్రభావం నుండి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు, సీతారాం నాయక్ తండ, అవిలాల లో సూచించిన కాలనీలను తరలించేందుకు అధికారులు సర్వేలు నిర్వహించాలన్నారు, చెరువులు, కుంటలు, వాగులు, ప్రాంతం అయితే





మనకే ప్రమాదమని వాటిని కాపాడుకునేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.వరదల వల్ల నష్టపోయిన బాధితులకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం, చేసిన సేవలు మరువలేనివని అభినందించారు.కొత్తగూడా, గంగారం మండలాల్లో ప్రజల సౌకర్యార్థం సెల్ ఫోన్ టవర్లు నిర్మించడం జరిగిందని అందుకు సంబంధించిన సిగ్నల్స్ గురించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఏడు గ్రామాలలో విద్యుత్, తాగునీరు, రోడ్ల మరమ్మత్తులు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని బ్యాంకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలను అందించాలని సూచించారు.వరద బాధితులకు చివరి వరకు ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో మరొక్కసారి సర్వే నిర్వహించి పూర్తి వివరాలను నివేదికను సిద్ధం చేయాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు వారి వారి శాఖల వారీగా నష్టపోయిన ఫోటోల వివరాలను మంత్రి కి చూపించారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల పాత్ర కీలకం

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కాటారం, సెప్టెంబర్ 18, మేజర్ సూర్య న్యూస్: గ్రామపంచాయతీల అభివృద్ధి లో ప్రత్యేక అధికారుల పాత్ర కీలకమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో జెడ్పి సీఈవోతో కలిసి కాటారం డివిజన్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ముగిసినందున పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రత్యేక అధికారులు పర్యటనలో గుర్తించిన అంశాలను పరిశీలించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, సబ్ సెంటర్లు, రెసిడెన్షియల్ హాస్టల్, గ్రామపంచాయతీ భవనాలు, ప్లాంటేషన్, కంపోస్ట్ షెడ్డు, వైకుంఠధామాలు తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. తనిఖీ ఫోటోలను గ్రూపులలో పోస్ట్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన ఆశయమని తెలిపారు. వ్యాధులు వ్యాపించి అవకాశం ఉన్నందున పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాలలో నిర్వహించే స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రహదారుల వెంబడి వ్యర్థాలను తొలగించాలని, మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ చేయడం లేదని అపవాదాలు రావద్దు అని అన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పనిచేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుబయట వ్యర్థాలు. కాల్చితే చర్యలు తీసుకోవాలని, వ్యర్థాలు కాల్చడం వల్ల శ్వాస కోసవ్యాధులు వస్తాయని తద్వారా పర్యావరణం దెబ్బతిం టుందని తెలిపారు. వ్యర్థాలు కాల్చితే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం ప్రకారం 25 వేల వరకు జరిమానా విధించడానికి అవకాశం ఉందని తెలిపారు. భగీరథ నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలన్నారు. మంచినీటి సమస్య ఏర్పాటు తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వేసవిలో చేపట్టిన చర్యల వల్ల గ్రామాల్లో సమస్యలు రాకుండా చేశామని అధికారులకు గుర్తు చేశారు. భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వ్యాపార, మాంసాహార వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అమ్మ పేరున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులను శాలువలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పై అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు



### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు

# గురుకుల విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య): ఈనెల 11వ తేదీన జనగామ జిల్లాలో అథ్లెటిక్స్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యంత నైపుణ్యతను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కె. కృతమూర్తి తెలిపారు.వీరిలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఏ. శేఖర్ అథ్లెటిక్స్ 20 సంవత్సరముల విభాగంలో డిస్కస్త్రోలో ప్రథమ స్థానం పొంది నేడు గురువారం ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. అదేవిదంగా 10 వతరగతి చదువుతున్న బి. ప్రణవిత్ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చి ఈ నెల చివరి వారంలో సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటాడని కళాశాల ఫీజికల్ డైరెక్టర్ జి. శ్రీనివాస్,పీఈటి కె. లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం సీనియర్ వైస్ ప్రిన్సిపాల్, రవీందర్ జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జయేందేర్ అథ్లెటిక్స్ అండ్ సాఫ్ట్ బాల్, అసోసియేషన్ జిల్లా సెక్రటరీస్ మనోజ్ కుమార్, భగత్ అభినందించారు.

## వెటర్నరీ డాక్టర్స్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన పశువైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మి



ఖానాపూరం సెప్టెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా వెటర్నరి డాక్టర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షురాలుగా ఖానాపురం పశువైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మిని ఎన్నుకోవడం జరి గింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన అసోసి యేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ లో మెజార్టీ ఓట్లను సాధించి జిల్లా అధ్యక్ష పదవి కి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో జిల్లాలోని వెటర్నరీ డాక్టర్స్ పాల్గొని మహిళ డాక్టర్ కు జిల్లా అధ్యక్షురాలిగా ఉమ్మడి జిల్లాలోనే మొదటి అవకాశం లభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఎన్నికకు సహకరించి గెలిపించిన వెటర్నరీ వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ వైద్యుల హక్కుల సాధన కోసం పాటుపడుతూ... సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన ఖానాపురం పశువైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మి కి సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ పెర్క సునీత



ఖానాపూరం సెప్టెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలం లోని బుదరావుపేట ఆదర్శ పాఠశాల కు 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆదర్శ పాఠశాల కి బదిలీల్లో నూతన ప్రిన్సిపల్ గా పెర్క సునీత బాధ్యతలు తీసుకున్నారు.మరియు నూతన ఉపాధ్యాయ బృందం నియమితులయ్యారు. నూతనంగా బదిలీపై వచ్చిన ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని తల్లిదండ్రులు,అమ్మ ఆదర్శ కమిటీ బాధ్యులు, పంచాయతీ సెక్రెటరీ గ్రామస్థులు సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పెర్క సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థుల సహకారంతో బుధరావుపేట ఆదర్శ పాఠశాలను ఫలితాల్లో ముందు వరుసలో నిలుపుతామని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన సమావేశం అనంతరం ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు

# మొట్లపల్లి జడ్పిహెచ్ఎస్‌లో స్వచ్ఛతాహి సేవ



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ తాహి పక్షోత్సవాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మొట్లపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులు మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞను చేశారు. మొట్లపల్లి గ్రామ కార్యదర్శి జంపాల సుజాత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛతాహి సేవ కార్యక్ర మం యొక్క ఉద్దేశాలను మనం అనుసరించాల్సిన విధివిధానా లను, బాధ్యతలను తెలియజేశారు.అలాగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం పై వ్యక్తు త్వ పోటీలు, ఉపన్యాసాలు, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. వ్యక్తుత్వ, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విధ్యా ర్థులకు,బహుమతి ప్రధానొ చేసారు.ఈ కార్యక్రమంలో కారోబార్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, సంపత్ కుమార్, వీరయ్య ,ఉమా రాణి ,కె. రవీందర్, గ్లోరీ రాణి, శకుంతల,శోభారాణి, ఎం. రవీందర్, కవిత, సందీప్, రవి ప్రసాద్, మధు, వసంత గారలు ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

### వైద్యశాల,వైద్య కళాశాల లను ప్రారంభించనున్న మంత్రులు



నర్సంపేట సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణ శివారులో నిర్మించిన జిల్లా వైద్య శాల ,వైద్య కళాశాలలను 19 న 11 గంటలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, రెవెన్యూ , హౌసింగ్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించనున్న క్రమంలో ఆయా భవనాల్లోని వివిధ డిపార్ట్మెంట్లను,వార్డులకు, పేషంట్ విభాగాలను, వసతులను, సమావేశం ఏర్పాట్లను బుధవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ , వివిధ విభాగాధిపతులు,సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






### నేడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,

# మెడికల్ కళాశాల ప్రారంభం

### రానున్న మంత్రులు దామోదర , పొంగులేటి



నర్సంపేట సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణ శివారులో నిర్మించిన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మెడికల్ కలశాలల ను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యం లో ఈ నెల 19 న 11 గంటలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, రెవెన్యూ , హౌసింగ్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభిస్తారని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ ఒక ప్రకటనలో లో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు.

## ఎట్టకేలకు కలుషిత నీరు నుండి గ్రామస్తులకు విముక్తి

### సూర్య కథనానికి స్పందన

### లీకేజీకి అడ్డుకట్ట వేసిన మిషన్ భగీరథ అధికారులు



గోవిందరావుపేట, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్ సూర్య): నెలల తరబడి లీకేజీ తో నీరు కలుషితమవుతున్న విషయం సూర్య కథనం తో బయటపడడంతో అధికారులు స్పందిం చారు. ఈనెల 17న కలుషితం అవుతున్న మిషన్ భగీరథ నీరు.. విష జ్వరాలతో అల్లాడిపోతున్న జనం.. జాతీయ రహదారిపై నెలల తరబడి లీకేజీలు పేరుతో సూర్య కథనాన్ని ప్రచురించింది. దీంతో స్పందించిన మిషన్ భగీరథ గుత్తేదారులు బుధవారం ఉదయం ఆగమేఘాల మీద లీకేజీని అరికట్టేందుకు రెండు గంటలపాటు శ్రమించారు. ఎట్టకేలకు లీకేజీ పాయింటును గుర్తించి అందుకు తగ్గట్టుగా మరమ్మత్తులు చేపట్టారు. దీంతో చల్వాయి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అనాథ కు అండగా నిలిచిన పి ఆర్ ఆర్ ఫౌండేషన్



మొగుళ్ళ పల్లి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలో ని రంగాపురం గ్రామానికి చెందిన పసరుగొండ పైడి అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. ఆయనకు భార్యా, పిల్లలు ఎవరు లేకపోవడం తో అతని అన్న కూతురు నూనె సాంబ లక్ష్మి-తిరుపతి కుండ పట్టి దహన సంస్కారాలు నిర్వహించారు .ఈ విషయానికి చలించి పోయిన పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పోలి నేని రామారావు ఆ కుటుంబానికి 25కిలోల బియ్యాన్ని రంగాపురం మాజీ వైస్ ఎం పి పి పోలినేని రాజేశ్వర్ రావు చేతుల మీదుగా నూనె సాంబ లక్ష్మి కి అందజేశారు.అయన వెంట ఆకుతోట సందీప్. గాలి సుధాకర్,వెల్దండి చంద్రమోళి. చిలువేరు సద య్య. నామని శ్రీనివాస్. బాల్త రమేష్. మోత్కురి లింగమూర్తి. కీర్తి జాషువా.తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సావిత్రమ్మ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

## ఎమ్మెల్యే డా,మురళి నాయక్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఇల్లందు రోడ్డు ఆర్తి గార్డెన్స్ నందు బుధవారం మహబూబాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మరియు వార్డ్ కౌన్సిలర్ సూర్ణపు సోమయ్య సతీమణి కామ్రేడ్ సూర్ణపు సావిత్రమ్మ ఇటీవల స్వర్గస్థుల వగా వారి సంస్మరణ సభలో కామ్రేడ్ సుర్నపు సావిత్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా,మురళి నాయక్ఎమ్మెల్యే మాట్లాడుతూ కామ్రేడ్ సావిత్రమ్మ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు, బడుగు బలహీన వర్గాల కోసం తన మాట ఒక తూటగా తన ప్రజాసేవే, జీవితంగా సుర్ణపు సోమయ్య ఆశయాల భాగస్వామిగా



వారడిలో అడుగు వేస్తూ ప్రతిక్షణం వారికి చేదోడుగా వాదోడుగా ఉంటూ ప్రజా ఉద్యోగంలో తమకంటూ ఒక మంచి గుర్తింపు పొందినటువంటి దంపతుల మధ్య ఆ యొక్క దేవుడు ఇంత హఠాత్తుగా కామ్రేడ్ సావిత్రమ్మను తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు వారి యొక్క సేవలు ప్రజా



జీవితం చివరి స్థాయిగా నిలిచిపోతయని, ఎంతో మంచితనం సంపాదించుకున్నటువంటి సావిత్రమ్మ లాంటివారు ఇకముందు చూడబోమని సుర్ణపు సోమయ్య కుటుంబంతో ఉన్నటువంటి అనుబంధం గత 15 నుండి 20 సంవత్సరాల నుండి కొనసాగుతుందని ఉమా మురళి నాయక్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు వారికి ఎంతో చేదోడుగా వాదోడుగా ఉంటూ నిత్యం వారికి సహాయకారాలను అందిస్తూ మంచిలో చెడులో ఉమా మురళి నాయక్



కి వెన్నంటే ఉంటూ ఎనలేని ఐదు సంవత్సరాలు మచ్చ లేకుండా నిజాయితీగా కొనసాగిందంటే అది ఒక్క సూర్నపు సోమయ్య కుటుంబం ద్వారానే అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా మురళీ నాయక్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు, మహబూబాబాద్ జిల్లా నాయకులు, ప్రస్తుత పలు వార్డుల కౌన్సిలర్లు, జిల్లా మైనార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శిలు, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

---

## గ్రామాలలో నిరంతరం పారిశుధ్యం మెరుగు పరుస్తూ పరిశుభ్రంగా ఉంచాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్



జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్); స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం భాగంగాబుధవారం జిల్లాలోని తరిగొప్పుల మండలం తరిగొప్పులగ్రామపంచాయతీలో స్వచ్ఛతాహి సేవ- 2024 కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లోని పిల్లలతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు.విద్యార్థిని విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత లను పక్షోత్సవాలుగా చేపడుతున్నందున గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పించాలన్నారు.పాఠశాల పిల్లలకు స్వచ్ఛతాహి కార్యక్రమాలపై వ్యాసరచన, చిత్రలేఖనంతో పాటు వక్తృత్వ పోటీలను నిర్వహించాలని పాఠశాలప్రధానోపాధ్యాయులకు సూచించారు.తడి, పొడి చెత్త సేకరణపై పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. చెత్త వేస్తున్న ప్రదేశాలను గమనించాలని చెత్త చెదారం వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్, ఎంపిఓ మాలతి, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, దేవేందర్, పంచాయతీ సెక్రటరీ భాగ్య , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నరు.





## ఇనుగుర్తిలో ఈద్-ఇ-మిలాద్-ఉన్-నబీ ఊరేగింపు ఉత్సవాలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించుకొని బుధవారం ముస్లిం సోదరులు,మహిళలు ఖవాలీ మరియు నాథ్ పాటలతో భక్తి శ్రద్ధల నడుమ ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈనెల 16న జరుపుకోవాల్సిన మిలాద్-ఉన్-నబి ఉత్సవాలను వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాలు ఉండడంతో వాటికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు బుధవారం నిర్వహించామని అన్నారు. అనంతరం షేక్ మహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క పుట్టిన రోజు ఇస్లామిక్ కేలండర్ లోని మూడవ నెల రబీఉల్-అవ్వల్ 12వ తేదీన వస్తుందని ఈ పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం ముస్లిం సోదరులతో మరియు మహిళలతో భారీగా ర్యాలీ నిర్వహించామని అన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో,సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు.ఊరేగింపు అనంతరం ఆశుర్ ఖానా వద్ద ముస్లిం గ్రామస్తులకు విందును ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నబీ,రహీమ్, యాకూబ్ వాహెద్, కరిముల్ల, జుల్ఫఖార్, వజీర్, ఇమామ్, జలీల్, పాషా, సలీమ్ మరియు ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు.



## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రతచాలా ముఖ్యం

### ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్



నెల్లికుదురుసెప్టెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య) : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోస్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగాఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలోపిచ్చి మొక్కలు తొలగించారు.అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోబంటు కవిరాజు,రఘురాం,పెద్దూరి వెంకటేశ్వర్లు,కక్కెర్ల రామ్మూర్తి, . దూపటి శ్రీనివాస్,భూక్య నాగేశ్వరరావు,ఏనమల సుధాకర్,కందికొండ బాబు ,కూన సతీష్,దేశెట్టి యాకన్న,కొత్త సుభాష్,అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ,శంకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 20న చెన్నారావుపేట సొసైటీ 67వ వార్షిక మహాసభ

### చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి

చెన్నారావుపేట సెప్టెంబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 20న శుక్రవారం చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 67వ వార్షిక మహాసభ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవిలు తెలిపారు. సొసైటీ ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు వార్షిక మహాసభ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు విధిగా హాజరు కావాలని వారు కోరారు.





# గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రచురణ

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి తెలిపారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మండల స్థాయిలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏవైన అభ్యంతరాలు ఉంటే తెలుపాలన్నారు.ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నోటిఫికేషన్, ప్రచురణ, అభ్యంతరముల స్వీకరణ విషయమై వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు హనుమకొండ, పరకాల ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 210 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 1986 వార్డులు ఉన్నాయన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల వారీగా మొత్తం ఓటర్లు 365828 ఉన్నారన్నారు. గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ఈనెల 28వ తేదీన ప్రచురణ ఉంటుందన్నారు. సమావేశంలో డిఎల్పిఓలు గంగా భవాని, షర్ఫుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్యాంసుందర్, నిశాంత్, రజినీకాంత్, ఎండి. నేహాల్, ప్రవీణ్ కుమార్, మణి, లక్ష్మణ్, రవి, సయ్యద్ ఫైజుల్ల, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


## పత్రికా ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది నా క్లయింట్ అగు గౌడిశాల సదానందం, తండ్రి : సమ్మయ్య, గ్రా॥ గురిజాల, మం॥ నర్సంపేట, జి॥ వరంగల్. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో గల వార్డు నెం. 18 లో, సర్వే నెం. 319 లో గల ఇంటి నెంబర్ : 18-268/1 గల ఇంటికి దగ్గరలో నున్న 120 చ॥గల ఇంటి స్థలమునకు యజమాని. ఇట్టి ఆస్తి నా క్లయింట్ తన తల్లి గౌడిశాల కౌసల్య ద్వారా దాన దస్తావేజు నెం. 1607/2011, తేది: 06-04-2011 రోజు పొందియున్నాడు. ఇట్టి ఆస్థిపై నా క్లయింట్ నాటి నుండి నేటి వరకు కబ్జాలో ఉన్నాడు. ఇట్టి ఆస్థిపై నా క్లయింట్కు తప్ప ఎవరికి ఎటువంటి హక్కు లేదు. కాని ఇట్టి ఆస్థి ఒరిజినల్ దస్తావేజులు నా క్లయింట్ ఇల్లు ఖాళీ చేస్తున్న సమయంలో పోయినాయి. ఇట్టి దస్తావేజుల గూర్చి నా క్లయింట్ తీవ్రంగా వెతికి తదుపరి చర్య గురించి నా క్లయింట్ చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ యందు దరఖాస్తు చేసి సర్టిఫికెట్ పొందియున్నాడు. కావున సమస్త జనులకు తెలియజేఉనది ఏమనగా సదరు ఆస్థి గూర్చి నా క్లయింట్ ఎవ్వరికి క్రయ విక్రయాలు చేయలేదని మరియు ఎలాంటి అగ్రిమెంట్ కూడా చేయలేదని, అట్టి ఒరిజినల్ దస్తావేజులు ఇల్లు ఖాళీ చేస్తున్న సమయంలోనే పోయినాయని తెలియజేస్తున్నాము. మరియు ఏ వ్యక్తి అయిన ఒకవేళ దొరికిన దస్తావేజుల ద్వారా ఏమైన క్రయ విక్రయాలు చేయడానికి ప్రయత్నించిన అది చెల్లనేరదని మరియు ఎలాంటి హక్కు సంక్రమించదని తెలియజేస్తున్నాము. మరియు ఎవరైనా నా క్లయింట్ దొరికిన దస్తావేజుల ఆధారంగా ఏమైనా క్రయ విక్రయాలు చేయడానికి ప్రయత్నిస్తే నా క్లయింట్ తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరిస్తున్నాము. కావున గమనించగలరు.

ఇట్లు పుట్టపాక రవి అడ్వకేట్ నర్సంపేట సెల్ : 9966815815


# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ (మహాముత్తారం) సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య; రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు.బుధవారం మహా ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలైటి, డ్రగ్ స్టోర్, వాక్సిన్లు భద్రపరచు గది, ఫ్రిజ్, రక్త పరీక్షలు నిర్వహించు గదిని, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. డెంగీ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను





అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో వైద్య సేవలకు వస్తున్న వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము, కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఎంజీఎం ఆసుపత్రి హెచ్ఓడీలతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్ఓడీలతో కలెక్టర్ కులంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆసుపత్రికి ప్రతిరోజు సుమారు 2000 మంది అవుట్ పేషెంట్ వస్తున్న దృష్ట్యా ఓపి యూనిట్ ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వై కు మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతమున్న ఓపి వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్ ల విశ్రాంతి కొరకు ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపి లో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్



సూచించారు సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎం ఓ లు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం అధికార పార్టీకి చుట్టమా ?

### ఘర్షణలో గాయపడిన వారిపై కేసులు నమోదు చేయడం సబబు కాదు

### తప్పుడు కేసుపై డీజీపీని సంప్రదిస్తాం: మాజీ ఎమ్మెల్యే గండ్ర

హనుమకొండ సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) పోలిసులు తమ కార్యకర్తల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తీసివేయాలని,లేని పక్షంలో పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని మాజీ ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. బుధవారం బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడారు. శాయంపేట మండలం,ప్రగతి సింగారం గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి,ఊరంతా ఏకం అయ్యి ఎంతో సంతోషంగా సోమవారం రాత్రి గణేష్ శోభా యాత్ర నిర్వహిస్తున్న తరుణంలో చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడిన వారిపై దాడి చేసినవారి పై కేసులు నమోదు చేసి వారిని మీ ఇద్దరిపై కేసు అయింది,కాబట్టి కాంప్రమైజ్ అవండి అంటూ పోలీస్ అధికారులు చేసిన ఉచిత సలహాలు చట్టం,పోలీసు అధికారులపై ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నాయని అన్నారున్యాయం చేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం చాలా దౌర్భాగ్యమన్నారు.ఇటీవల ఎంపిపి అధ్యక్షుడి పై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని,దీనిపై హైకోర్టుని ఆశ్రయించినట్లు తెలిపారు.చట్టం అధికార పార్టీకి చుట్టంలా పనిచేస్తుందని,కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే పై స్థాయి అధికారులు తప్పును సరిచేయాల్సింది పోయి పైస్థాయి నుండి కింది స్థాయి వరకు ఒక్కటే విధంగా పని చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు.అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదని, న్యాయం పక్షాన పని చేయాల్సిన పోలీసులు అన్యాయంగా కేసులు పెట్టడం సరికాదన్నారు.ఈ



సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ,రాష్ట్ర డీజీపీని కలసి సంఘటన పై ఒక్క ప్రత్యేక అధికారిని నియమించి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తప్పు చేసిన వారిని తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నట్లు పేర్కొన్నారు.సమాజంలో న్యాయం జరగకపోతే నిరసన తెలిపే అవకాశం ఉందని, పోలీసులకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు మేము అవకాశాన్ని ఉపయోగించుకోలేదని తెలిపారు,తమ కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే తీసివేయాలని అన్నారు.సమావేశంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి లక్ష్మా రెడ్డి,పోతు రమణా రెడ్డి,కర్ర ఆదిరెడ్డి,అరికెల ప్రసాద్ మాదారం మల్లయ్య,దూలం నాగరాజు, మదాసీ సతీష్, మునుకుంట్ల రవి,కొసరి రాజు వినుకొండ సురేందర్ చారీ, మోరే మహిందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్షేత్రస్థాయిలోఇంటింటి సర్వే నిర్వహించాలి

**ఓటరు జాబితాలోమార్పులు, చేర్పులు ఆన్లైన్ లో సరిచేయాలి**

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**-ఎన్నికల అధికార, సిబ్బంది తో సమీక్షా సమావేశం**

**-ఇంటింటి ఓటరు జాబితా కార్యమాన్నీ పరిశీలిన**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్18,మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు.బుధవారం కలెక్టరేట్ మీనీ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది, తో జిల్లాలో జరుగుతున్న ఎలక్ట్రోల్ నమోదు, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ నిర్వహణ ఏర్పాటు, స్వీప్ ఆక్టివిటీస్, ఓటరు జాబితా మార్పులు, చేర్పులు, పరిశీలన తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి




ఐఏఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు జాబితా ప్రకారం స్థానికంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించి, అడ్రస్ చేంజ్, ఆన్లైన్లో వచ్చిన ఫామ్స్ ని



విచారణ చేసి ఐటి టూల్స్ ద్వారా సరి చేయాలని,15 వందలు ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు గుర్తించి మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.ఓటరు జాబితాలోమార్పులు, చేర్పులు బిఎల్ఓ లు యాప్ ను వినియోగించి పూర్తి ఆన్లైన్ లో మాత్రమే సరిచేయాలన్నారు. జాబితాలో ఫోటో,అడ్రస్, సరిగా ఉందా లేదా, క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్, తదితర వసతులు సరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ప్రతి ఓటర్లులో చైతన్యం కల్పించడానికి స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యాసంస్థలు, సామాజిక మాధ్యమాలు, బస్టాండులు తదితర రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం



నిర్వహించాలని సూచించారు, బూతు లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం కు సంబంధించిన రిజిస్టర్లు మెయింటైన్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) గోడౌన్ తనిఖీ చేసి, సీసీ కెమెరాలు, పరిసరాలను, పరిశీలించారు. అనంతరం పట్టణంలోని లెనిన్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ, కంకర బోర్డ్, రామచంద్రపురం, గుమ్ముడూర్, కాలనీలలో జరుగుతున్న ఇంటింటి ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.సర్వే చేస్తున్న బిఎల్ఓస్ స్నేహ, సాబీరా, రోజాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి, ఓటరు జాబితా, స్వీప్ ఆక్టివిటీస్, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్,తొర్రూర్ ఆర్డీఓలు ఎల్.అలివేలు, జి .నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, మహబూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్, ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## నాగేంద్రస్వామి ఆలయంలో తెలంగాణ పీసీసీ చీఫ్ ప్రత్యేక పూజలు

**మొక్కు నెరవేరడంతో నాగేంద్ర స్వామి ఆలయ దర్శనం**

**పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గీసుగొండ కాంగ్రెస్ శ్రేణులు**





గీసుగొండ సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తొలిసారిగా హైదరాబాద్ నుండి గీసుగొండ మండలం ఊకల్ శ్రీనాగేంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు.మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,నా గరాజు, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ,మాజీ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సిరిసిల్ల రాజయ్య ఉన్నారు. ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు,శ్రీహర్షలు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. టి.పి.సి.సి అధ్యక్షులు ఆలయానికి వస్తున్న క్రమంలో గీసుగొండ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు.కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య,నియోజక వర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు నాగరాజు,మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,గోనె మల్లా రెడ్డి,నరేందర్,గోదాసి చిన్న, పాల్గొన్నారు.

## తాటి,ఈత ఉత్పత్తులతో గౌడ్ల ఆర్థికాభివృద్ధి

**మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్**

నర్సంపేట సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): గౌడ కులస్తులకు తాటి, ఈత ఉత్పత్తులతో లాభాలు గడించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నెక్లేస్ రోడ్ లో గల ఫామ్ ప్రొడక్ట్ యూనిట్ ను గౌడ సంఘాల సభ్యులతో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి, ఈత ఆకులు, కొమ్మలతో ఇంటిలో ఉపయోగించే వస్తువులు, పిల్లల ఆట బొమ్మలు రంగు, రంగులతో తయారు చేయడం జరిగిందన్నారు.ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ ల ఆధ్వర్యంలో నెక్లేస్ రోడ్ లోని నీరా కేఫ్ మొదట పైలట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇదే మాదిరిగా ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని చెప్పి ఆరు నెలలైన ఆచరణ లోకి తీసురాలేదని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోలుకత్తా లో మాదిరిగా తాటి పండ్లను సాధారణ మార్కెట్ లలో అమ్మకాలు చేపట్టాలన్నారు. తాటి పండ్ల గుజ్జు (జిగురు ) తో స్వీట్ తయారు చేయాలని, అలాంటి శిక్షణ గౌడ కులస్తులకు ఇవ్వాలని సూచించారు. 7 కోట్ల నిధులు కేటాయించి పనులు పూర్తయినా



నందనం లోని నీరా ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించి వినియోగం లోకి తీసురావాలన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత ఉత్పత్తులతో వస్తువుల తయారీ కోసం శిక్షణ ఇచ్చి, ప్రతి జిల్లా కేంద్రం లో ఫామ్ ప్రొడకట్స్ తో పాటు, నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాధి కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటి, నిర్మాత, దర్శకురాలు బత్తిని కీర్తిలత గౌడ్, ములుగు జిల్లా సాధన సమితి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, గౌడ సంఘం నాయకులు గట్టు రమేష్ గౌడ్, పట్టాపురం ఏకాంతం గౌడ్, జనగాం వెంకట్ గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, శ్రీ పతి గోపి గౌడ్, నీరా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల రమణ

హనుమకొండ, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్: ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ



దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ పెద్దల సహాకారంతో జర్నలిస్టుల హౌసింగ్, సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన రమణకు వివిధ సంఘాల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## మేడారం అడవుల్లో ఊహించని విధంగా

# అడవులు విధ్వంసం

### రీ ప్లాంటేషన్ చేయించేందుకు చర్యలు తీసుకుంటాం

### సీఎం దృష్టికి తీసుకెళ్తా

### వన దేవతలకు మొక్కులు చెల్లించిన

### టీజీ ఎఫ్ డిసి చైర్మన్  పోదేం వీరయ్య

తాడ్వాయి సెప్టెంబర్ 18మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా తాడ్వాయి, మేడారం అడవులలో గత నెలలో జరిగిన క్లౌడ్ బరస్ట్ జరగడం ఊహించని సంఘటన అని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం  వీరయ్య అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన ఫారెస్ట్ అధికారుల బృందంతో విధ్వంసానికి గురైన ప్రాంతంలో పర్యటించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పచ్చగా కలకలాలాడే ప్రాంతం క్లౌడ్ బరస్ట్ తో చెట్లు కూలిపోవడంతో కడుపు తరుక్క పోతుందని అన్నారు.లక్షల విలువైన అడవి సంపద నాశనం అయిందని అన్నారు. మళ్లీ  మొక్కలు చేపట్టుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సీఎం అటవీ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని రీ ఫారెస్ట రీ చేపట్టుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆనాడు ఈ విపత్తు సాయంత్రం వేళ జరిగిందని లేని యెడల పెద్ద ప్రాణ నష్టం జరిగేదని ఆందోళన వ్యక్తం





చేశారు.మొదట తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ  బీసీ మహిళా జిల్లా నాయకురాలు పోలెబోయిన సృజనలు  వీరయ్యకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.అనంతరం ఫారెస్ట్ అధికారులతో అడవి విధ్వంసం జరిగిన ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసి దానిని ఆయనకు వివరించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆయనకు పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు . అమ్మవారికి పసుపు, కుంకుమ, సీరె,సారె పూలు పండ్లు సమర్పించి మొక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు, దేవాదాయశాఖ అధికారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో  ఈ ఓ రాజేంద్ర,ఎఫ్ డి ఓ రాహుల్ కిషన్ జాదవ్, డి ఎఫ్ ఓ లు వజ్రారెడ్డి,రమేష్ ఫారెస్ట్ అధికారుల బృందం తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల  అధ్యక్షుడు  దేవేందర్, ట్రస్టు బోర్డు చైర్మన్  లచ్చు పటేల్,పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్,బండారి చంద్రయ్య, సల్లూరి లక్ష్మయ్య, గౌరవాధ్యక్షుడు  జాలపు అనంతరెడ్డి, కొర్నుబెల్లి లక్ష్మీనరసయ్య, ముజఫర్ హుస్సేన్,  జిల్లా యువజన నాయకుడు బొల్లు నాగేంద్ర కుమార్,దిలీప్ కుమార్, ముదురుకోళ్ల తిరుపతి,కాటాపూర్,నార్లాపూర్, బీరెల్లి,తాడ్వాయి, లింగాల తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులున్నారు.



### ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపీడీవో సుమన్

జఫర్ గడ్, సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సుమన్ అన్నారు. బుధవారం మండ లంలోని రఘునాథ్ పల్లి గ్రామంలో స్వచ్ఛత హి సేవ లో భాగంగా విద్యా ర్థులచే మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ, వ్యక్తిగత, ఇంటి పరిస రాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల  పై అవగాహన కల్పించారు. అదే విధంగా కూనూరు గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన కార్య క్రమం నిర్వహించడం జరిగింది  కార్యక్రమం లో అంగన్వాడి సూపర్ వైజర్, పంచాయతి కార్యదర్శి , ఫీల్ అసిస్టెంట్ , అంగన్వాడి టీచర్లు, ఆయా లు, గ్రామపంచాయతి సిబ్బంది,గర్భిణీలు,బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

### లక్కీ డ్రాలో 25కేజీ ల గణేష్ లడ్డు

### దక్కించుకున్న రఘునాథపల్లి వాసి



రఘునాథపల్లి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన ఇమ్మడిశెట్టి కనకరాజు ఈ నెల 14న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వెళ్లారు.అక్కడ రాజన్న దర్శనం అనంతరం అక్కడ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన  వినాయకుని వద్ద నిర్వాహకులు 50 రూపాయలకు ఒక కూపన్ చొప్పున లడ్డు కొరకు లక్కీ డ్రా ఏర్పాటు చేయగా కనకరాజు  రెండు కూపన్లు కొనుగోలు చేసాడు.గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆదివారం    డ్రా తీయగా అందులో వినాయకుని 25కేజీ ల లడ్డు కనకరాజు ను వరించింది.దింతో వేములవాడ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు ఫోన్ ద్వారా కనకరాజుకు డ్రా లో గెలుపొందినట్లు సమాచారం అందించగా అతడు వేములవాడకు పయనమయ్యాడు మంగళవారం రోజున కనకరాజు  కుటుంబానికి 25 కిలోల వినాయకుని లడ్డును  అందజే శారు.లక్కీ డ్రా ద్వారా వినాయకుని లడ్డు దక్కడంతో కనకరాజు కుటుంబం సంతోషం వ్యక్తం చేసారు.

# ఆదివాసీల సంస్కృతికి సాంప్రదాయానికి వేదికగా కొత్తల పండుగ

### ఆసక్తిగా ఆదివాసీల ఆచార వ్యవహారాలు

### పూర్వీకులను స్మరించుకోవడమే కొత్తల పండుగకు అద్దం పడుతుంది

### ఆధునిక యుగంలో సంస్కృతిని ఆరాధిస్తున్న ఆదివాసులు

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్): ఆధునిక యుగంలో సైతం ఆదివాసీలు తమ సంస్కృతి సాంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీల జీవనశైలి, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి ఒక్కటి నేటి ఆధునిక యుగంలో సైతం అందర్నీ ఆకట్టుకునేలా అందరికీ ఆసక్తి కలిగేలా ఉంటాయి. కొత్తల పండుగకు ఏజెన్సీలో పాఠశాలకు సెలవు ప్రకటించడం ఈ పండుగ ప్రాధాన్యతకు అద్దం పడుతుంది. ఈ సందర్భంగా బుధవారం కొత్తల పండుగ (పెద్దల పండుగ) పేరుతో ఆదివాసులు ఇంటింటికి నిర్వహించుకునే



తీరు తమ సంస్కృతిని ఆదివాసీలు ఎంతగా ఆరాధిస్తారో అద్దం పడుతుంది. కొత్తల పండుగ ఆదివాసీల సాంస్కృతి ఆచారాలు ప్రతి సంవత్సరం ఉత్తర కార్తి మొదటి బుధ, గురు వారాల్లో ఆదివాసీలు రాష్ట్రవ్యాప్తంగా అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కొత్తల పండుగ నిర్వహించుకుంటున్నారు. ములుగు అంకన్న



గూడెం గ్రామంలో తరతరాలుగా వస్తున్న సంస్కృతి ఆచారాలను పాటిస్తూ కొత్తల పండుగ పెద్దల పండుగ నిరాడంబరంగా జరుపుకున్నారు. మొదటగా బాల కుమారస్వామి తలపతి అయినా వంశస్థుల ఇంటి నుండి పాన్పు ఇందులో ఆదివాసి పొలాలలో పండించే మొక్కజొన్న, కంకులు, కూరగాయలు, వరి పొట్టలు మున్నగువానిని పాన్పురూపంలో బాల కుమారస్వామి ఆలయానికి చేర్చడం జరిగింది. అక్కడ ఆచారాల ప్రకారం గోత్రం ప్రకారం మూడు నాలుగు ఐదు ఆరు ఏడు వరి పొట్టలతో కట్టిన దోర్నాలను తయారుచేసి మొదటగా ఆలయంలోని ఈశాన్యంలో ఒక కోడిని పెద్ద వడ్డెకు అనగా బాల కుమారస్వామికి, తర్వాత నాలుగు కోళ్లను



కోలకాడికి సడలమ్మకి సమ్మక్కకి దూలిముత్తికి మొత్తం కలిసి 5 కోళ్లను నైవేద్యంగా అర్పించి తరువాత ఆదివాసి రైతులలో పండిన పంటను ముఖ్యంగా మొక్కజొన్న కంకులు దోసకాయలను ప్రజలందరూ ఆరగించడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలందరూ కలిసి సమూహంగా దళపతి ఇంటిదగ్గర వండించిన భోజనాన్ని ఆరగించడం జరిగింది. సాయంత్రం ప్రతి ఇంట్లో తమ పెద్దలను స్మరించుకుంటూ కోళ్లను నైవేద్యంగా ఇవ్వడం జరుగుతుంది. అలాగే కొత్తగా పెళ్లయిన నూతన దంపతులను కూడా అమ్మాయి యొక్క తల్లితండ్రుల వంశానికి చెందిన ఇంటి పేరును మరిచిపోయి పెనిమిటి యొక్క ఇంటి పేరును స్మరించుట కొరకు కుల పెద్దలను పిలిపించి కార్యక్రమం నిర్వహించబడును ఈ విధంగా కొత్తల పండుగ (పెద్దల పండుగ) పూర్తి అవుతుంది. కాగా బుధవారం ఈ కొత్తల పండుగ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గ్రామస్తుడైన వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాజీ ఎంపీటీసీ కృష్ణ మాజీ సర్పంచ్ చింత శ్యామల నారాయణ, గ్రామ పెద్దలైన అర్రం  సారంగం అల్లం పాపయ్య, అల్లం భాస్కర్, అల్లం బాయికాడ రామయ్య, మున్నూరు పాల్గొన్నారు



# పారదర్శకంగా పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్): పంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితాలను పారదర్శకంగా రూపొందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు అడిషనల్ కలెక్టర్ ఇంచార్జీ సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందింస్తామని అన్నారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసయిదా ప్రచురించడం జరిగిందని అన్నారు. జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, 19తేదీన మండల స్థాయిలో ఎంపీడీఓల ఆధ్వర్యంలో రాజకీయ రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియతో పాటు మ్యాపింగ్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలి అని అధికారులను ఆదేశించారు. ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులను సత్వరమే పరిస్కారం చూపాలి అని అన్నారు. జిల్లాలో 9 మండలాల పరిధిలో 174 గ్రామ పంచాయతిల పరిధిలో 1556 వార్డులున్నట్లు తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్ రాజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో

# అభ్యంతరాలను తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్);గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (283) గ్రామ పంచాయతీ పరిధిలో (2576) వార్డులు ఉన్నాయని, ఇందులో భాగంగా (2,02,981) పురుష ఓటర్లు ఉండగా, (2,06,573) మహిళా ఓటర్లు కాగా, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం (4,09,558) మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో మొత్తం పోలింగ్ కేంద్రాలు (2576) కాగా, బ్యాలెట్ బాక్సులు (2041) ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది మొత్తం (5669) మంది ఉన్నారని తెలిపారు. అలాగే ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయన్నారు. దీనిలో భాగంగా మొదటి దశలో జనగామ నియోజకవర్గంలో నర్మేట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ, లింగాల ఘనపురం మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (100) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (69025) కాగా, మహిళా ఓటర్లు (70572), ఇతరులు ఒకరుగా మొత్తం (139598) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (906) ఉన్నాయన్నారు. రెండో దశలో పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (91) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (57979) కాగా, మహిళా ఓటర్లు (58514), ఇతరులు ఇద్దరుగా మొత్తం (116495) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (800)గా ఉన్నాయన్నారు. అదేవిధంగా మూడో దశలో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), రఘునాథ పల్లి, జాఫర్గడ్



మండలాలు ఉండగా, వాటిలో మొత్తం (92) గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు (75977) కాగా, మహిళా ఓటర్లు (77488), ఇతరులు ఒకరుగా మొత్తం (153466) ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు (870)గా ఉన్నాయని వివరించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు.ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించామని , వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల వలె ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు.అదే విధంగా ఓటర్ల జాబితాపై 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, 26వ తేదీ లోపు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టి, 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, భాజపా ప్రతినిధి ఏ. విజయ భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, టీడీపీ ప్రతినిధి రామిని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నరు.

# నిజాం నవాబును తరిమికొట్టిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీదే

### సిపిఐమండల కార్యదర్శి భైసా స్వామి

### రైతాంగసాయుధపోరాట అమరవీరులకు జోహార్లు

నెల్లికుదురు సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్(సూర్య): నిజాం నిరంకుశ పాలన వ్యతిరేకంగాపోరాడి నిజాం నవాబును తరిమికొట్టిన గొప్ప చరిత్రసిపిఐ పార్టీది అని భారతీయ కమ్యూనిస్టు పార్టీమండల కార్యదర్శి బైస స్వామి అన్నారు. బుధ వారం తెలంగాణ రైతాంగసాయుధ పోరాటవారోత్సవాల ముగిం పు కార్యక్ర మంలో భాగంగా మండలంలోని మునిగలవీడు, బ్రాహ్మణకొత్తపెల్లి ,నైనాల గ్రామాలలో మండలసిపిఐపార్టీనాయకులుతెలంగాణపోరాటాల అమరవీరుల గుర్తుగా నిర్మించిన స్థూపాల వద్ద పూలతో ఎర్రటి కండువాలతో కామ్రేడ్ జోహార్లు అర్పించారు.అనంతరంమండల కార్యదర్శిబైస స్వామి మాట్లాడుతూ నిజాం పాలన మానవుల రక్తాన్ని తాగే రాకాసి మూకలైనరజాకారుల దళాలైనదురాగతాలకు అంతు ఉండేది కాదని,రైతులు పండించిన పంట కూడా వారికి దక్కేది కాదని అలాంటి దుర్మార్గులను తరిమి కొట్టిన ఘనతభారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులుచిర్ర




వెంకన్న,సిపిఐ మండల సహాయకార్యదర్శితూటి వెంకట్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి చిర్ర సత్యనారాయణ,నీలంతిరుమలేష్,నీలం శ్యామల్, నలమాస మహేష్, వర్రె వెంకన్న శ్రీరామ్ వెంకటేశ్వర్లు ,వెంకటయ్య ,ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, పద్మ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పై గవర్నర్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తాం

### సిపిఎం పార్టీ జిల్లా నేతలు

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్); జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధులను, వారి కుటుంబాలను ఎవరికి తెలియకుండా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పై రాష్ట్ర గవర్నర్ కు, ముఖ్య కార్యదర్శి కి ఫిర్యాదు చేస్తామని సిపిఎం జిల్లా నాయకులు కనకా రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజ్యాంగానికి అనుకూలంగా నడుచుకోవాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం శోచనీయమన్నారు. నీజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి రామచంద్ర రెడ్డి కొడుకు బాబు దొరను జనగామ రైల్వే స్టేషన్లో హతమార్చిన సాయుధ పోరాట యోధుడు దర్గ్యా నాయక్ 106 సంవత్సరాలు నేటికీ బతికున్నప్పటికీ ఆయన పిలవకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాం గేతర శక్తిగా వివరిస్తూ కలెక్టర్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని వేదికపైకి ఆహ్వానించడం దేనికి సూచకమని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా ఎలా వేదిక




మీదకి పిలిచారని ఆయన కలెక్టర్ ను ప్రశ్నించారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి తన ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజల చేత తగిన బుద్ధి చెప్పిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి




రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి.అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ,జోగి ప్రకాష్ , భూక్య చందు నాయక్ పట్టణ నాయకులు బాల్నే వెంకట్ ,మల్లయ్య ,కళ్యాణం లింగం బొట్ల శ్రావణ్ రామకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు,

# గురుకులాల కామన్ డైరెక్టరేట్‌ను ఏర్పరచాలి

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు

మరిపెడ, సెప్టెంబర్ 18,మేజర్ న్యూస్(సూర్య): సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్,బి.సి. వెల్ఫేర్, మైనారిటి వెల్ఫేర్ గురుకులాలు అన్నింటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,కామన్ స్టాఫ్ ప్యాటర్న్ ఉండేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.మరిపెడ మండలం లోని అన్ని గురుకులాలను వారు సమస్యల సేకరణ , క్యాంపెయిన్ లో భాగంగా సందర్శించి వారు మాట్లాడుతూ గురుకులాలలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మౌళిక వసతులను వెంటనే కల్పించాలని,మెస్ ఛార్జీలను పెంచాలని,విద్యార్థులకు స్టడీ టేబుల్స్,కాట్స్ ను అందించాలని,స్థానిక వైద్యుల చేత వారంలో రెండు రోజుల పాటు విద్యార్థులకు వైద్యం అందించాలని, భోదన సమయంను విద్యార్థుల మానసిక స్థితికి తగినట్లుగా ఉంచాలని , గురుకుల ఉపాధ్యాయులకు ప్రమోషన్లను కల్పించాలని, 317 బదిలీల వ్యత్యాసాలను సవరించాలని, ఉపాధాయులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని, రెగ్యులర్ డిప్యూటి వార్డెన్ లను నియమించాలని,గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించాలని, 2004 తర్వాత రెగులరైజ్ అయిన వారికి పాత పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొత్తం 24 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి టి ఎస్ యూ టి ఎఫ్ తరపున అందించామని, ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం



లేనందున టిఎస్ యూ టి ఎఫ్ గురుకుల జెఏసితో కలసి దశలవారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. దానిలో భాగంగా గురు,శుక్ర వారాల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శనలు, 22,23 తేదిలలో జిల్లా కలెక్టర్లకు మోమోరాండాల సమర్పణ,28న హైదాబాద్ లో మహాధర్నా ను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.గురుకులాల సందర్శనలో గురుకులాల రాష్ట్ర బాధ్యులు ఎల్లయ్య , శ్రీనివాస్,రంజిత్,జిల్లా కార్యదర్శి నందిగామ జనార్దనా చారి మండల భాధ్యులు గోవర్ధన్,ప్రభాకర్, మారెడ్డి లు పాల్గోన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎ్రరబెల్లి దయాకర్ రావు ప పరామర్శ



పర్వతగిరి ( సెప్టెంబర్ 18 )సూర్య న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, చింత నెక్కొండ వాస్తవ్యులు జూలపల్లి మాధవరావు భార్య శారద ఇటీవల మరణించిన విషయం తెలుసు కొని ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు ఎ్రరబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.

## ఘనంగా రాజవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, బాల గణపతి ఉత్సవ కమిటీ కోరుకొండ పల్లి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాజ వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం పైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజవర్ధన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల ప్రజలను రాజకీయంగా చైతన్య పరచారని,కోరుకొండ పల్లి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.మెగ్య తండాకు బిటి రోడ్డు,గ్రామంలో మంచినీటి భావి,ఆపదలో ఉన్న నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలను రాజకీయపరంగా వృద్ధిలోకి తెచ్చిన గొప్ప నాయకుడు రాజ వర్ధన్ రెడ్డి అని, ఆయన జన్మదినం జరుపుకోవడం గర్వంగా ఉందని పైండ్ల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మ సంపత్,తుమ్మ వంశీ క్రిష్ణ,మంగి మణికంఠ, కన్నెబోయిన కౌశిక్, రాములు,కొమురయ్య, కిమ్,పాము సంపత్, వేముల తరుణ్, అఖిల్ దాసరి రాజశేఖర్,మేడి దిలీప్, శివాజీ, సామనపల్లి అఖిల్, సోహెల్, అఖిల్, యాకూబ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్కు అందజేత

### ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్ రాజ్




కేసముద్రం,సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ నివాసి గాలి వెంకటేశ్వర్లు గత రెండు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యందు 32705 రూపాయలతో పాలసీ తీసుకొని గత కొన్ని రోజుల క్రితం మృతిచెందాడు.మృతుడు చేసిన పాలసీకి గాను వచ్చిన రూ. 610500 ల చెక్కును బుధవారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్,వరంగల్ డివిజనల్ మేనేజర్ వినయ్,భూపాలపల్లి మేనేజర్ సంతోష్, మహబూబాబాద్ మేనేజర్ శరత్,డీఓ గుగులోత్ దస్రూ నాయక్,మంజుల అల్లి రమేష్ ,శాగంటి రాములు,సంతోష్,లావణ్య ఎస్ఓ లు హాలు,శివ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ పాత్రికేయులు మృతి



గీసుగొండ సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) మండల సీనియర్ పాత్రికేయులు (మాజీ ఆంధ్రజ్యోతి రిపోర్టర్)మేకల దాసు అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల గీసుగొండ ప్రెస్ క్లబ్ విచారం వ్యక్తం చేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అమ్మ ఒడి ప్రేమ శరణాలయంలోపండ్ల పంపిణీ

### బిజెపి మండల అధ్యక్షుడు ధర్మారపు వెంకన్న



దంతాలపల్లి సెప్టెంబర్18(సూర్య మేజర్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పరం గ్రామంలో అమ్మవాడి ప్రేమ శరణాలయం ఆశ్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడవల్లి రాజవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు గుండ గాని భరత్ కుమార్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి పద్మాకర్ రెడ్డి బండి నరేష్ బూత్ అధ్యక్షులు మనోజ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### తొర్రుర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ తరుని ఆధ్వర్యంలో

### అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి

దంతాలపల్లి సెప్టెంబర్18(సూర్య మేజర్ న్యూస్) సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం ను పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సేవాతరుణి ఆధ్వర్యంలో మాధవపెద్ది వాణి అధ్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూరు, దంతాలపల్లి, ఎద్దవంగర,నెల్లికుదురు, నర్సింహులపేట మండలాలలో పని చేస్తు విద్యా బోధనతో పాటు పిల్లల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను మండల అధికారుల సలహాల మేరకు ఎంపిక చేసి 12 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ పిడిజి,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వైజర్ డా'కుందూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చి దిద్దాలని అన్నారు.అలాగే లక్ష్మీ నరసింహరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కెళ్ళ గౌరవప్రదమైన వృత్తి అని



తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల ఎంఎన్ఓ బుచ్చయ్య, ఎద్ద వంగర మండల ఎంఎన్ఓ బుదారపు శ్రీనివాస్, చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం ఏ .విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యకు కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానిచడం అభినదనీయం అని అన్నారు.ఈ కార్యక్రమం లోక్లబ్ జడ్ సి ఆర్ శ్రీదేవి,ఎస్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ వి శారదా మేడం,డిస్ట్రిక్ట్ కాబినెట్ చైర్మన్ లన్ డ్రా.ఎస్ నాగ వాణి ఎంజేఫ్ , డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ లన్ వి. శైలజ ఎంజేఫ్ , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లన్ పి రజిత ,సెక్రెటరీ ఏ .రాధిక,ట్రెజరర్ మణి ,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ టీ శ్రేదేవి రెడ్డి ఎంజేఫ్ ,అలాగే సేవా తరుణి సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవలో అందరూ భాగస్వాములు కావాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, సెప్టెంబర్ 18, మేజర్ సూర్య న్యూస్: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రజలతోపాటు అధికారులంతా భాగస్వాములు కావాలని భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాలలో స్వచ్ఛత సాధించుటకు వచ్చే నెల 2వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతున్నట్లు






తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో రోగాల వ్యాప్తిని అరికట్టడం సాధ్యమవుతుందని, స్వచ్ఛత కి సేవా కార్యక్రమం ఉద్దేశం కూడా అదేనన్నారు. అందువలన అన్ని వర్గాల ను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమం అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలిం చారు. సబ్ కలెక్టర్ ఛాంబర్, రికార్డు గది, ఇబ్బందులకు పరిశీలించారు. కార్యాలయం నిర్వహణ పరిసరాలు బాగున్నాయని అధికారులను అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెంట సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు యూ డైస్ అత్యంత ప్రామాణికం

### జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్‌టి విజయ్ కుమార్

చెన్నారావుపేట సెప్టెంబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): పాఠశాలకు యూ డైస్ అత్యంత ప్రామాణికం అని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట హైస్కూల్ లో యూ డైస్ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలం లోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలకు చెందిన పక్కా సమాచారంను యూ డైస్ ఫార్మాట్ లో జాగ్రత్తగా నింపాలన్నారు. అలాగే పాఠశాల మౌలిక సదుపాయాల వివరాలు, విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, ఉపాధ్యాయుల సంఖ్య, టాయిలెట్స్, వంట గది, స్టూడెంట్ ప్రొఫైల్, టీచర్ ప్రొఫైల్ తదితర వివరాలను తప్పకుండా నింపాలని సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి ఆధార్ కల్గి ఉండాలని యూ డైస్ ప్లస్ లో ఎంటర్ అయి ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును నమోదు చేయాలని యూ డైస్ ఫార్మేట్ ను జాగ్రత్తగా నింపి త్వరగా కౌంటర్ సంతకం తో ఎంఆర్సి కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రావు, మండలవిద్యాశాఖాధికారిని రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు జయ, సలీమ్, జ్యోతి, భద్రయ్య,రవీందర్ రెడ్డి, కట్టస్వామి, అజాం, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, హామీదా బాను, ఉమాదేవి,



విజేందర్,రవీందర్, జ్యోతి, రవి, ఈర్య, ఎంఆర్సి సిబ్బంది అశోక్, స్వప్న, సిఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.



### ఖాదర్ పేట పోస్ట్ ఆఫీస్‌లో

## త్రాచు పాము బుస్ బుస్...!

చెన్నారావుపేట సెప్టెంబర్ (18 సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో త్రాచు పాము బుసలు కొట్టిన సంఘటన బుధవారం తెలుగులోకి వచ్చింది. గ్రామపంచాయతీ కార్యాలయంలోని ఒక గదిలో గత కొద్దిరోజులుగా బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను నడిపిస్తున్నారు. బుధవారం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సుమన్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ క్రాంతి కిరణ్ లు పోస్ట్ ఆఫీస్ లో తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఉదయం 11 గంటల సమయంలో ఒక్కసారిగా త్రాచుపాము పోస్ట్ ఆఫీస్ లోకి చొరబడి బుసలు కొట్టింది. వెంటనే అప్రమత్తమైన వారిద్దరూ భయభ్రాంతులకు గురై తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ఆ త్రాచుపామును చంపి బయటపడవేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన గిరబోయిన అరుణ్ ఇటీవల మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని సతీష్ కుమార్ మృతుని కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మండల సురేందర్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరం సదానందం గుడి కందుల రాజు మాడుగుల అశోక్ జక్కుల రాజు పవన్ కళ్యాణ్ ఎదులాపురం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు స్వీకరిస్తున్నాం

### లక్ష్మి కాంత్,ఇనుగుర్తి పంచాయతీ కార్యదర్శి



ఇనుగుర్తి, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఓటర్లు ఇటీవలే విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పోలింగ్ స్టేషన్ మరియు వార్డులలో మార్పులు చేర్పుల కోసం ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరించబడతాయని ఇనుగుర్తి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ అన్నారు.ఓటర్ల జాబితాపై 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని 26వ తేదీ లోపు మార్పులు,చేర్పులు,తొలగింపులు చేపట్టి 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో అస్తవ్యస్తంగా పాలన

### రికార్డు బుక్కులు మెయింటైన్ చేయకుండానే పెద్ద ఎత్తున డబ్బుల ఖర్చు

### ఎంపీఓ తనిఖీలో వెల్లడైన నిజాలు

### పంచాయతీ కార్యదర్శి మెమో జారీ చేసిన ఎంపీఓ

### ప్రత్యేక అధికారి అండతోనే కార్యదర్శి హవా

### కొనసాగిస్తుందని ప్రచారం

### పక్కదారి పడుతున్న ప్రజల సొమ్ము

ములుగు సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 18 (మేజర్ న్యూస్) : ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సొంత జిల్లాలోనే కొంతమంది కార్యదర్శులు ఇష్టారాజ్యంగా తమ చేతివాటాన్ని చూపిస్తున్నారని బాహాటంగా ప్రచారం సాగుతుంది. గోవిందరావుపేట మండలంలోని ఓ మేజర్ గ్రామంలోనే నిధుల ఖర్చు లెక్క లేకుండా సాగుతున్నట్లు సమాచారం. పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన మొదటి నెలలోనే క్యాష్ బుక్కు రాయకుండానే సుమారు మూడు లక్షల రూపాయలు నిధులను ఖర్చు చేసినట్లు తెలిసింది. ఇదే విషయం ఎంపిఓ తనిఖీలో బయటపడడంతో సదరు కార్యదర్శి కి మెమో జారీ చేసినట్టు సమాచారం.

అయితే ఆ గ్రామ ప్రత్యేక అధికారి మాత్రం ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయండి మీరు ఇచ్చిన మెమోకు వివరణ అవసరం లేదు, అప్పటి ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి నా మిత్రుడే కాబట్టి నేను మేనేజ్ చేసుకుంటానని సదరు కార్యదర్శి కి వత్తాసు పలుకుతూ సహకరించినట్టు గోవిందరావుపేట మండల వ్యాప్తంగా ప్రచారం సాగుతుంది. సర్పంచులు, పాలక మండలి సభ్యులు లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీల పాలన, నిధుల దుర్వినియోగం ఏ మేరకు కొనసాగుతుందో మండలంలోని ఈ ఒక్క గ్రామ పంచాయతీ అద్దం పడుతుంది. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించి నిధులు దుర్వినియోగమైన గ్రామపంచాయతీలపై ఆరా తీయాలని, పంచాయతీ సొమ్మును పక్కదారి పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.